


చిదంబరానికి సినిమాల్లో వేషాలు వెయ్యాలని మహా కోరిక।

చిన్నప్పటి నుంచీ అతను విప రీతంగా సినిమాలు చూసేవాడు. అ

—జీడిగుంట రామచంద్రమూర్తి

సినిమాలు అలా విపరీతంగా చూట్టానికి- కాలేజీ క్లాసులు ఎగ్గొట్టిన సందర్భాలూ, చేతికున్న వాచీ- వుంగరాలూ అమ్మిన సందర్భాలూ కూడా వున్నాయి.

ఏ సినిమాకి వెళ్ళినా హాల్లో సినిమా చూస్తున్నంత సేపూ- అందులో నటించిన హీరోకంటే తానే బెటరనుకునే వాడు. మళ్ళీ యింటికొచ్చిన తర్వాత అద్దం ముందు గంటల తరబడి నిలబడి- రకరకాల పోజుల్లో తానెలా వుండేదీ పరిశీలించి చూసుకునే వాడు.

ఏ విధంగా చూసుకున్నా- తన మీద తనకు అపారమైన నమ్మకం కలగటంతో, ఇహ ఆగలేక- ఓ మంచిరోజు చూసుకుని ఇంట్లో చెప్పా చెయ్యకుండా, మేలెక్కి- మెద్రాసు చేరుకున్నాడు.

మెద్రాసు పాండీబజార్లో కనిపించిన మనిషినల్లా ఆప్జేసి- 'తనకు సినిమాలో ఛాన్సు కావా' లంటూ ప్రాధేయపడ్డాడు.

"దాని కోసమే మేం కూడా తిరుగుతున్నాం!" అన్నారు కొందరు.

"సినిమా ఛాన్సు కావాలంటే ఇక్కడ తిరిగేం లాభం? స్టూడియోల చుట్టూ తిరగాలి నాయనా!" అన్నారు మరి కొందరు.

వారి మాట కాదనలేక- అలాగే తిరిగేడు చిదంబరం.

"వేషాల్లేవ్!" అన్నారు ఒకరిద్దరు.

"ఏం వేషం వేస్తావ్?" అనడిగారు మరొకరు.

"హీరో వేషం వెయ్యగలనండీ!" కొంచెం బెరుగ్గానే చెప్పేడు.

ఆ మాటకు క్షణం నివ్వెరపోయి—ఆ ప్రొడ్యూసరు, "నీ వయసెంత?" అనడిగేడు.

"ఇరవై మూడండీ!"

"లాభం లేదు. వయసు చాలదు. కనీసం మరో ఇరవయ్యేళ్ళాగాలి!" పెదవి విరిచేడాయన.

"అంటే....?" అర్థం కాలేదు చిదంబరానికి.

"అదంతే! తాత్పర్యం అడక్కు- నాకు టైం లేదు. అవతల రైటర్ని రమ్మన్నాను. స్టోరీ మీద కూర్చోవాలి. నువ్వెళ్ళచ్చు!" చిరాకుపడిపోయేడు ప్రొడ్యూసర్.

అయినా తన ఆశ వదులుకోలేదు చిదంబరం.

'పామ్‌గ్రోవ్' హోటల్లో పార్టీ ఇచ్చేరు.

తెల్లబోయేరు చిదంబరం.

"కాబట్టి- నే చెప్పేదేమిటంటే మీరు అర్థమైన వేషాలకి దిగజారి పోకండి. హీరోగానే వుండండి! మీకు వేషం యిప్పించే బాధ్యత నాది. పైగా మీరు మా విశాఖ పట్నం వారాయె. అందులో నూ అద్భుతమైన పర్సనాలిటీ!" పెసరట్టు ప్లేటు ముందుకు లాక్కుంటూ అన్నాడు సుందరం.

ఇడ్లీ పూర్తిగా తినక పోయినా కడుపు నిండిపోయినట్టే ఫీలయ్యేరు చిదంబరం ఆ మాటలు వినగానే. ఆశ్చర్యంగా అతని వైపే చూస్తూండి పోయేడు.

"మీరిలా టిఫిన్లూ, కాఫీ ఇప్పిస్తున్నారు కదా అని చెప్పేసి, మిమ్మల్ని ఏదో ములగ చెట్టెక్కించేద్దాం అని కాదు నా పోలసీ...." చిదంబరం తనను కొంపదీసి అనుమానిస్తున్నాడేమో నని అనుమానంతో—కొంచెం సీరియస్‌గానే అన్నాడు సుందరం.

"ఇంకేం తెమ్మంటారు సార్?" సర్వర్ వచ్చేడు మధ్యలో.

"ఏమిటి-మీరింకా ఇడ్లీ అలాగే వుంచేసారేమిటి? మనం విశాఖపట్నం వాళ్ళం. బాగా తినాలండీ! చెప్పండి మీకేం కావాలో?"

"నాకేం వద్దండి! మీరేం కావాలో తీసుకోండి!" కొంచెం ధైర్యంగానే అన్నాడు చిదంబరం.

"ఇదీ మరీ బాగుంది. 'అతిథి మర్యాద కూడా ఓ రూలూ రైము ఉండాల'ని ఆ మధ్య మా రైటరొకడు డైలాగు రాసేడు. ఆతిథ్యం ఇస్తున్న మీరేమో ఇడ్లీతో చక్కపెట్టేసి వస్తే న్నప్రొసీడవమంటే ఎలాగండీ? అసలే విశాఖ పట్నంవాళ్ళంతా ఇంతేలెండి! అతిథి మర్యాద చేసేస్తారు" అంటూనే సర్వర్ వైపు తిరిగి-"ఇంకే ముందోయ్?" అని అడిగేడు సుందరం.

టకటకా లిస్టు చదివేడు సర్వరు.

"ఊఁ-ఊ తప్పం తీసుకురా!" పెసరట్టు ఫినిష్ చేసి మంచినీళ్ళ గ్లాసు అందుకుంటూ ఆర్డరిచ్చేడు.

సర్వరు వెళ్ళిపోయేడు.

"వీడి పేరు సర్వేశ్వర్రావ్! వీడిదీ మన విశాఖపట్నమే! ఇప్పుడు పక్కన మీరుండి పోయేరని వాడు వూరుకున్నాడు కానీ, లేకపోతే నా ప్రాణాలు తీసేద్దుడు!"

'ఏం-మీరేమన్నా బాకీ పడ్డారా?' అని అడుగుదామని నోటి దాకా

వచ్చింది చిదంబరానికి-కానీ అడగ లేక పోయేడు.

"నేను సినిమా మనిషిని కదా! ఎలా తెలిసిందో తెలిసింది. అంతే! పడిపోయేడు. నే నెప్పుడొచ్చినా— ఏదో వేషం, ఆఖరికి సర్వర్ వేష మైనా సరే ఇప్పించమని బతిమాలు తాడు. నేనంటే పిచ్చి ప్రేమ. వద్దన్నా వినకుండా, 'అది తినండీ, ఇది తినండీ' అని మొహమాట పెట్టేస్తాడు. అయినా మనది కడుపా, ఖండవిల్లి మడుగా? మీరే చెప్పండి! తిన్న తర్వాత బిల్లి చ్చేది మనమా, వాడా? అబ్బబ్బబ్బ! చెడ్డ వస్థమకోండి వీడితో." నిమిషానికి అరవై అక్షరాల స్పీడుతో చెపు కొడుతున్నట్టు సుందరం అలా మాట్లాడుతూంటే, చిదంబరానికి చిరాకేసింది.

ఆ విషయం కూడా సుందరం కనిపెట్టేసేడు.

అందుకే అసలు విషయాని కొచ్చేడు.

"మీకు కె. పి. హెచ్. పర బ్రహ్మం తెలుసా?" సీరియస్‌గా అడిగేడు.

తెలీదన్నట్టు మొహం పెట్టేడు చిదంబరం.

"నిజమే! మీకెలా తెలుస్తుందీ? నా మటుకు నాకే, విన్నగాక మొన్న పరిచయం అయ్యేడు. కె.పి.హెచ్. పీరబ్రహ్మం అనీ, బెంగాలీలో ఓ పెద్ద ప్రొడ్యూసరున్నాడు. పద్దెని మిది పిచ్చర్లు తీసేడు. అన్నీ సూపర్ హిట్లే! అతనికి న్వయానా బ్రదరు ఈ పరబ్రహ్మం. తెలుగు భాషంటే అపారమైన గౌరవం. 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని చిన్నప్పుడు 'హిస్టరీ' లో చదూకున్నాట్ట. అఫ్‌కోర్స్! మనమూ చదూకున్నాం అనుకోండి! కానీ అతను మాత్రం తెలుగు భాష మీద విపరీతమైన మమకారం పెంచు కున్నాడు. వాళ్ళన్నయ్య బెంగాలీలో తీస్తూంటే, ఇతగాడేమో తెలుగులో తియ్యటానికి మొన్న పొద్దున్నే కలకత్తా మెల్లో ఇక్కడకొచ్చేడు. రావడం రావడం, వెతుక్కుంటూ మా ఇంటి కొచ్చేసేడు."

"ఎందుకూ?" అన్నట్లు చూసేడు చిదంబరం.

"నా గురించి ఎవరో చెప్పేరట కలకత్తాలో-'ఫలానా సుందరం ప్రొడక్షన్ మేనేజర్‌గా వుంటే, ఇబ్బందులేమీ లేకుండా అన్నీ ఏర్పాట్లూ చేస్తాడూ, రెండు షెడ్యూల్సులో పూర్తి కావలసిన పిచ్చరు ఒక్క షెడ్యూల్లో ఫినిషయి పోతుందీ' అని. ఇంకే ముందీ? రెక్కలు కట్టుకుని మా

ఇంటి దగ్గర వాలిపోయేడు."

సర్వర్ ఉప్మా ఊతప్పం తెచ్చి సుందరం ముందుంచేడు.

చిదంబరంలో ఓపిక సన్న గిల్లుతోంది.

అదీ గ్రహించాడు సుందరం.

"ఇంతకీ చెప్పదల్చుకున్నదేమి టంటే-ఆ పరబ్రహ్మం కలర్ పిచ్చ రొహటి తీయబోతున్నాడు. అంతా కొత్త వాళ్ళతో బడ్జెట్ పిచ్చరన్న మాట! హీరో వేషానికి, వయసులో వున్న మంచి కుర్రాణ్ణి చూడమని నాతో విన్ననే చెప్పేడు. సమయా నికి మీరు దొరికేరు. పైగా విశాఖ పట్నం వారు కూడా నూ! సాయంత్రం అయిదింటికి వచ్చే రంటే, మిమ్మల్ని ఆయన దగ్గరకు తీసుకెడతాను."

"అలాగే సార్! తప్పకుండా వస్తాను." ఉత్సాహంగా చెప్పేడు చిదంబరం.

కాఫీ తాగిన తర్వాత సర్వర్ తెచ్చిన బిల్లును చిదంబరమే అందుకున్నాడు.

కౌంటర్లో బిల్లును చెల్లించి, బయటకొచ్చిన తరువాత-"మళ్ళీ ఈవినింగ్ తమర్ని కలుస్తాను సార్!" అంటూ అప్పటికి శలవు తీసుకున్నాడు.

మధ్యాహ్నం రెండయింది. అప్పటికి....

పిటీ బస్సెక్కి బీచ్‌కి చేరు కుని_లైట్‌హౌస్‌కి దగ్గర్లో వున్న ఓ చెట్టు నీడన నడుం వాల్చేడు.

చిన్నగా కునుకు పట్టింది.

ఆ పగటి నిద్రలోనే, ఓ పసందైన కలొచ్చింది చిదంబ రానికి....తనకు సినిమాలో వేషం వచ్చినట్టూ__ఒకేసారి మూడు వేషాలు వేసినట్టూ రంగు రంగుల కల!

ఇంకా ఏమొచ్చేదో తెలీదుకానీ, అప్పుడే అటు వచ్చిన పదేళ్ళ కుర్రాడు__'వేరు శనక్కాయలు కావాలా సార్!' అని అరవంలో అరిచేసరికి_నిద్రా, కలా రెండూ చెదిరిపోయాయి.

పక్కనున్న కుళాయి దగ్గర ముఖం కడుక్కుని__ జేబు దువ్వెనతో తల దువ్వుకుని మళ్ళీ బయల్దేరాడు చిదంబరం.

సరిగ్గా అయిదయ్యేసరికి సుంద రాన్ని కలుసుకున్నాడు.

ఇద్దరూ కలిపి ఆటోలో కె. పి. హెచ్. పరబ్రహ్మం దగ్గరకు వెళ్ళేరు. అట్టే సమయం వృథా చెయ్యకుండా తానొచ్చిన పని చెప్పి, చిదంబరాన్ని అతనికి పరి చయం చేసేడు సుందరం.

"మరి మన రేట్లు అబ్బాయికి చెప్పేరా?" అడిగేడు పరబ్రహ్మం.

"లేదండింకా! తమరి నోటంట చెబితేనే బాగుంటుందని..." తేలిగ్గా నవ్వేస్తూ అన్నాడు సుందరం.

రేట్లదేముందిసార్? మీరే మిచ్చినా ఫర్వాలేదు. హీరోగా నాకు అవకాశం ఇవ్వటమే మహా భాగ్యం అనుకుంటాను." సిగ్గుపడి పోతూ చెప్పేడు చిదంబరం.

"అబ్బెబ్బె! రేట్లంటే రెమ్యూనరేషన్ గురించి కాదు బాబూ! హీరోగా వెయ్యాలంటే నువ్వే మాకు ఏభై వేలియ్యాలి!" అసలు విషయం చెప్పేడు పరబ్రహ్మం.

"వేనా!! ఏభై వేలా!!" అదిరి పడ్డాడు చిదంబరం. అతని ముఖం క్షణంలో వెల్లబడిపోయింది.

"ఏవ్ కాకపోతే ఇంకొకళ్ళు చూస్తారు. హీరో వేసేవాళ్ళు యాభై వేలియ్యాల్సిందే! సెకండు హీరో అయితే ముప్పయ్, విలనయితే ఇరవై. కమెడియనైతే పదీ, కనిపించాలంటే అయిదూ....అవీ మా రేట్లు!"

విషయం అర్థమైపోయింది చిదంబరానికి.

మళ్ళీ కనిపిస్తానని బయటకు వచ్చేసేడు.

వచ్చినవాడు మళ్ళీ మరో స్టూడియోకి కాపీ, ఇంకో ప్రొడ్యూసర్ దగ్గరకు కాపీ వెళ్ళలేదు.

తిన్నగా సెంట్రల్ స్టేషన్‌కి వచ్చేడు. మెయిలెక్కి, మళ్ళీ వాళ్ళూరు చేరుకున్నాడు.

మళ్ళీ సినిమాల జోలికి పోకూడదని, ఆ రాత్రి పడుకున్న తర్వాత ఒట్టేసుకుని మరీ నిద్ర పోయేడు చిదంబరం.

కాపీ, అతని ఒట్టు గట్టెక్కి పోవటానికి అట్టే కాలం పట్టలేదు.

పది రోజులు కూడా తిరక్కుండానే చిదంబరం చిన్న బామ్మ ఒకావిడ హఠాత్తుగా కన్ను మూసింది.

మూసేముందు, ఆవిడకున్న అయిదు లక్షల ఆస్తినీ చిదంబరానికి రాసేసింది.

చిదంబరం లక్షలాధికారి అయిపోయాడు.

ఆ అయిదు లక్షల్నీ బ్రీఫ్ కేసులో పెట్టుకుని మళ్ళీ మెడ్రాస్ చేరుకున్నాడు.

రావటం రావటం సుందరాన్నే కలుసుకున్నాడు.

"విశాఖపట్నం నుంచేనా రావటం?" అనడిగేడు సుందరం మొహం వెడల్పుచేసుకుని.

"అంతే కదా మరి!" అన్నాడు చిదంబరం.

ప్రాజెక్టుతో హిందీ ఫీల్డులో అడు గెట్టేడు." క్షణం ఆపి, సిగరెట్ వెలిగించుకున్నాడు సుందరం.

"కుక్కుటేశ్వర్రావ్‌కి హిందీ వచ్చా?" అమాయకంగా అడిగేడు చిదంబరం.

"రాదు. రావక్కర్లేదు కూడా. డబ్బుంటే చాలు!"

"తర్వాతేమయిందీ?"ఆసక్తిగా అడిగేడు.

"తాను తెలుగులో తీసిన పిక్చర్నే-మళ్ళీ హిందీలో తీసేడు. పిచ్చర్ హిట్టయింది."

"ఒరిజినల్‌గా అరవంలోనూ బాగా ఆడింది- హిందీలోనూ హిట్టయింది. మధ్యలో మనతెలుగులోనే ఎందుకు పోయానట్టో?" అడిగేడు చిదంబరం.

"హిట్టవటానికీ, ఫెయిలవటానికీ సూత్రాలేమీ వుండవ్! అది ఆయా ప్రేక్షకుల మీద ఆధారపడి వుంటుంది."

"ఊ-సరే! తర్వాతా?"

"తర్వాతేముందీ? కుక్కుటేశ్వర్రావ్ హిందీఫీల్డులోనే సెటిలైపోయేడు. ఈ మధ్య మరోపిచ్చర్ మొదలెట్టేడు. దానికి కథా, స్క్రీన్‌ప్లే, డైలాగులూ, దర్శకత్వం అన్నీ తనే చూసుకుంటున్నాడు."

"మరి హిందీ రాదుగా అతనికి?" మళ్ళీ పాత సందేహమే వచ్చింది చిదంబరానికి.

"అతనికి రావక్కర్లేదు. వచ్చినవాళ్ళు చాలామంది వుంటారుగా! వాళ్ళకి డబ్బిస్తే పనిచేసి పెడతారు. పేరూ, పబ్లిసిటీ కోరని నిస్వార్థజీవులు పరిశ్రమలో చాల మంది వున్నారు. వాళ్ళంతా ఘోస్టు అన్నమాట! వాళ్ళ పీడన కుక్కుటేశ్వర్రావ్ వెలిగిపోతున్నాడు."

"కుక్కుటేశ్వర్రావ్ కయితే-వాళ్ళ మామగారూ, బావమరదులూ కోటీశ్వరులు. నా పరిస్థితి అట్లా కాదుగా? అర్థంతరంగా వచ్చిన అయిదులక్షలూ హారతి కర్పూరం అయిపోయాయి. మనల్ని ఆదుకోవటానికి ఎవరొస్తారు?" మళ్ళీ ఏడుపొచ్చింది చిదంబరానికి.

"తప్పు! విశాఖపట్నం వాళ్ళు అలా ఏడవకూడదు. మీరులేవండి-నే చెప్తాను!" భుజంతట్టి అన్నాడు సుందరం.

కళ్ళు తుడుచుకుని, చొక్కా వేసుకోబోయేడు.

"చొక్కా వద్దు! టవల్ వేసుకోండి— చాలు!" అన్నాడు సుందరం.

చిదంబరానికి అర్థంకాలేదు.

అయినా బదులు చెప్పకుండా, తువ్వాలు వేసుకుని సుందరాన్ని

అనుసరించేరు చిదంబరం.

ఇద్దరూ కలిసి మెద్రాసులో వున్న ప్రొడ్యూసర్ల నందర్నీ కలుసుకున్నారు.

వాళ్ళందరికీచిదంబరం పరిస్థితిని, దయనీయంగా వర్ణించి చెప్పేడు సుందరం.

"మీరు ఇదివరకు తీసిన పిక్చర్ల లోంచి కొంచెం ఫిలిం ఇప్పించండి- చాలు!" అని వాళ్ళందర్నీ ప్రాధేయపడ్డారు.

"లేదు-కాదు" అనకుండా, సహనిర్మాత కదా అనే సాను భూతితో అందరూ తలోకాస్తా ఫిలిం దానం చేశారు.

వాటినన్నింటినీ ఆ తువ్వాలులో మూట కట్టి పట్టుకొచ్చేరు. అంతా కలిపి పన్నెండువేల అడుగు లొచ్చింది. అంతకు ముందు తాము తీసిన పిక్చర్‌లోంచి మరో మూడు వేల అడుగుల ఫిలిం దానికి కలిపి- "చిత్రం విచిత్రం' అనే టైటిల్‌తో రిలీజ్ చేసేరు.

"చలనచిత్ర రంగంలో ఇదో కొత్త ప్రక్రియ" అంటూ పేప ర్లన్నీ 'చిత్రం విచిత్రం' సినిమాని ప్రస్తుతించేయి. 'కథలో కంటి న్యూటీ లేకపోయినా వెరైటీ వుంద'ని అభినందించేయి. 'ఒకే టిక్కట్టు మీద ఎన్నో రకాల సిని మాల్ని-ఎంతో మంది నటుల్ని- ఎన్నో వింతైన సంఘటనల్ని చూడగలిగేం' అని ఆనందపడి పడిపోయేరు జనం.

ఏ నోట విన్నా 'అద్భుతం! అమోఘం!' అనే పొగడ్తలే. పెద్ద సెంటర్లలో, పాతిక వారాలు ఆడినా రష్ తగ్గలేదు.

'సినిమా ప్రపంచంలోనే ఇదో అద్భుతమైన ప్రయోగం' అనీ, 'గొప్ప సాహసం' అనీ పేర్కొంటూ ఆ సినిమాకి ఎవార్డు కూడా ఇచ్చింది ప్రభుత్వం.

చిదంబరం ఆనందానికి అవధు ల్లేకపోయాయి.

"ఇక ఎప్పుడు తీసినా ఇలాంటి 'ఎవార్డు' చిత్రాలే తీస్తానని ప్రమా ణం చేస్తున్నాను" అంటూ రజతో త్సవ సభలో ప్రమాణం కూడా చేశాడు.

అదే సినిమా రైట్స్ కొను క్కుని తమిళ, హిందీ, కన్నడ, మళయాళ భాషల్లో నిర్మించారు ఆయా భాషలను చెందిననిర్మాతలు.

కాని, ఏ భాషలోనూ ఆ చిత్రం హిట్ కాలేదు. నిర్మాత లందరు ఘొల్లుమన్నారు.

తెలుగులో ఆ చిత్రం యింకా ఆడుతూనేవుంది.

యితర భాషల్లో ఆ చిత్రాన్ని

తనే నిర్మిద్దామనుకుని, సుందరం చెప్పటం మూలంగా ఆగిపోయిన చిదంబరం తన అదృష్టానికి ఎంతగానో మురిసిపోయాడు.

"ఎలా అయినా విశాఖపట్నం వాడివనిపించుకున్నావ్। నన్ను ఆపదలో ఆదుకున్నావ్।" అంటూ కళ్ళల్లో ఆనందబాష్పాలు నింపుకుని. సుందరం చేతులు పట్టుకున్నాడు చిదంబరం ఓ రోజున.

సుందరం ఎంతో ఆనందపడిపోయాడు. చిదంబరం ఇతర భాషల్లో చిత్రాలు తీస్తే తనకెక్కడ దూరమవుతాడో-అనే వుద్దేశంతో, చిదంబరాన్ని ఇతర భాషల్లో చిత్రాలు తీయవద్దన్నాడు తప్పితే, అతనికి కూడా ఆ చిత్రం ఇతర భాషల్లో ప్లాపవుద్దని తెలియదు.

"భలేవారండీ। ఇందులో నా గొప్పా తెలివీ ఏమీ లేవు సినిమా జయాపజయాలు ప్రేక్షకుల నాడిని బట్టి ఆధారపడి వుంటాయని ఇదివరకే మీకు చెప్పేను. ఏ సినిమాని ఎప్పుడు ఎందుకు మెచ్చుకుంటారో, మరెందుకు తిప్పికొడతారో-ఎవ్వరికీ తెలీదు. వాళ్ళకైనా తెలుసని నే ననుకోను. వాళ్ళకి తెలిపేటంత వరకూ ఇదో లాటరీ-దట్సాల్।" అన్నాడు సుందరం శ్రీకృష్ణపరమాత్మలా మందహాసం చేస్తూ. •


బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి

లోధ్ర

75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్‌ను వాడిన స్త్రీలు ఎందరో!

ఉచిత వైద్య సలహాకు ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు: ______________
విలాసము: ______________
______________ PIN ______________




కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14

ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ —సికిందరాబాద్—